


# పాపం! అరుణ

కొడూరి రవీంద్ర-త్రివిక్రమ్

"అరుణ" పెళ్ళికి "నారాయణం" నేలమీద కాలూనితే ఒట్టు. ఆకాశమంత పందిరే వేద్దామనుకున్నాడు. పల్చగా కప్పిన పందిట్లోంచి ఆకాశం తొంగిచూసి. కొంటెగా నవ్వింది పాపం!

అంబరపు రంగులో చీనాంబరాలే ధరింపచేద్దామనుకున్నాడు. అరువు బేరంమీద అరవయ్యో నంబరు చీరలు తేవటానికి - బట్టలకొట్టు బ్రహ్మయ్యకి 'నారాయణం' తాతలు దిగివొచ్చి 'భరోసా' యివ్వాల్సి వచ్చింది.

'అరుణ' కంఠంలో 'పసిడిపేట'లు దిగవేద్దామనుకున్నాడు. పసుపుతాడు తడిగా. బరువుగా వేళ్ళాడింది. పల్చటి 'తాళిబొట్టు' పక పకమంది

అసలు 'నారాయణం' ఆలోచన వేరు. తన బడిపంతులు జీతంలో, ప్రైవేట్లమీదా ఆదా చేసి దాంట్లోంచి అరుణకి పెద్ద ఉద్యోగస్తుడినో, యం. బి. బి. యస్ నో, బి. ఇ. నో తెద్దామనుకున్నాడు. చివరకి గతిలేక, బడిపంతులే దిక్కైనాడు.

అయితే-ఊహాలకీ వాస్తవానికీ పొత్తు కుదరక పోవటం అతని దురదృష్టం. అరుణని పి.యు.సి. పర్యంతం కాలేజీలో చదివించేడు. ఆనక ఆమె ఇంట్లో కూర్చుని బి. ఏ. చదవటం ప్రారంభించి-పెళ్ళి పేరుతో మధ్యలోనే విరమించింది.

'అరుణ' భర్తగా వచ్చిన పెద్దమనిషి పేరు 'భాస్కరమూర్తి'. 'భాస్కరమూర్తి'వి భారీ ఆశయాలు. బరువులేని ఆచరణలూను...

అందుకే ముప్పయ్యేళ్ళ జీవితంలో తనమూడు కోరికలలో ఒక్కటీ నెరవేర్చుకోలేక పోయేడు.

ఒకటి— నాలుగు లక్షల ఆస్తికి అధికారిణీ, అపుత్రవతీ, పూర్వ సువాసినీ అయిన 'అనుమానమ్మ'గారనే దూరపు బంధువురాలు మంచి కుర్రాడిని 'దత్తత' తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఉన్నదని తెలుసుకొని రోజూ ఆమె ఇంటికెళ్ళి, అహర్నిశలూ ఆమెను ప్రసన్నురాలుని చేసుకోటానికి విశ్వ ప్రయత్నంచేసి విఫలుడవటం

రెండు — 'నోబుల్ ప్రైజ్' కొట్టెయ్యాలన్న తాపత్రయంతో యేదో క్రొంగొత్త విషయాన్ని తెలుసుకోవాలని పడిన శ్రమ. 'ఉల్కలు' యితర గ్రహాల నుండీ భూమిమీదికి రాలినట్లే భూమి మీదనుండి కూడా 'ఉల్కలు' యితర గ్రహాలమీదికి వెళ్ళి పడతాయా? అనే విషయంమీద తీవ్రపరిశోధన చేశాడు. ఎన్నో గ్రంథాలు తిరగేశాడు. ఆ విషయం గురించి ఎక్కడా రాసిలేదు!

హేయ్ ..! యింకేముంది. తనకో పాయింట్ చిక్కిందనుకున్నాడు 'ఖగోళశాస్త్రంలో దిట్ట' అన దగిన ఒక వ్యక్తి దగ్గర తన పాయింటు చెప్పాడు.

ఆకాశం క్రుంగిపోయేలాగా, భూమి పిక్కటిల్లేలాగా నవ్వేడు ఖగోళశాస్త్రజ్ఞుడు! రాబోయే ప్రమాదం నుండి జాగ్రత్తగా సంరక్షించుకున్నాడు భాస్కరమూర్తి తనను తాను.

"జస్ట్ కామన్ సెన్స్..." అంటూ మళ్ళీ ఘొల్లున నవ్వాడు ఆ పెద్దమనిషి. భాస్కరమూర్తికి చిర్రెత్తుకొచ్చింది. "ఏమిటీ మనిషి తనకి 'కామన్ సెన్స్' లేదంటాడు? ఎన్ని గుండెలు?" పిడికిలి బిగించాడు.

అవతలాయన 'భాస్కరమూర్తి' భుజం తట్టి "చూడండీ. భూమ్యాకర్షణశక్తి చాలా తీవ్రమైనది. తనను సమీపిస్తున్న వస్తువుల్ని బలంగా ఆకర్షిస్తుంటుందేగానీ - తనను చేరుకున్న దాన్ని యాసంగా బైటికి పోనివ్వదు." అన్నాడు.

"అయితే రాకెట్లు, విమానాలు పైకెలా వెళ్తున్నాయి?"-మంచి దెబ్బే కొట్టాననుకున్నాడు భాస్కరమూర్తి.

నివ్వెరపోయినా నవ్వు మొహం పెట్టాడు.

"అందుకే అన్నాను 'సుసాయాసంగా' అని! దాంట్లోనే ఉంది అర్థమంతా. రాకెట్లకీ, విమానాలకీ భూమ్యాకర్షణని అధిగమించగల శక్తి ఉంది. ఆశక్తిలేకపోతే వెళ్ళలేవు. ఆ శక్తి మధ్యలో ఆగిపోతే 'రాయి' పడినట్లు పడతాయి. అందుకే విమానప్రమాదాలు జరుగుతున్న కారణం..."

'భాస్కరమూర్తి' బుర్ర గోక్కుని 'నమస్తే' చెప్పేశాడు 'ఖని'గారికి.

(మూడోది కాస్త పెద్ద సంఘటన..)

మూడు- తన అందం గురించి. పర్సనాలిటీ గురించీ చాలా భరోసా ఉండి భాస్కరమూర్తికి. ఒకరిద్దరు ఫ్రెండ్స్ "నువ్వచ్చం హీరో ఫోటోగ్రాఫ్‌లా ఉంటావ్..." అనటం బాగా బలపెంచింది. జమున, కృష్ణకుమారి, జయలలితలతో 'హీరో'గా తనను తాను ఊహించుకుని ఎన్నో మొట్టు మునిగిపోయేవాడు.

తెరమీద నాగేశ్వరరావూ, బి. సరోజా — 'కారుమబ్బులూ క్రమ్ముకువుంటే ... కళ్ళకు ఎవరూ కనబడకుంటే... జాబిలి వున్నది మన మిద్దరమే అనుకొని ఆడుకోవుంటే..." అనే సీనులో 'గురూగారూ! కాస్త తప్పుకోండి...' అని రిక్వెస్టుచేసి, నాగేశ్వరరావు డూపులో అనే రెంతువు పెట్టి 'అవ్‌సీను'లో తన్నుకు మరిచ్చేవాడు భాస్కరమూర్తి. ఇలా చాలామాట్లు అనుభూతిచెంది, చివరికి 'పిచ్చెక్కి'నట్లు పీలయి మద్రాసు జి.టి.లో ఎక్కేశాడు. 'హీరో' అవుదామని!

సెంట్రల్‌లో దిగి అటూ యిటూ చూసేడు. ప్చ్! తనని 'రిసీవ్' చేసుకునేందుకు ఎవరూ రాలేదు.

హడావిడిగా తిరుగుతున్న జనాలమధ్య ఓ ఐదు నిముషాలు అలాగే నిల్చున్నాడు. కూలీలు తెలుగు అరవం, మళయాళం, హిందీ అన్ని భాషల్లో అడిగేరు "బాబూ! ఏ ట్రయినుకన్నా వెళ్ళాలా లేక రైల్వే స్టేషన్ బయట దిగబెట్టాలా?" అని. జవాబు శూన్యం!

మనవాడి వాలకం గమనించిన ప్లాట్‌ఫామ్ అధికారులు (పోర్టర్లు) "ఏ జవ్వని అయినా రిసెప్షన్ చెయ్యిదల్చిందేమో"నని తప్పుకుపోయేరు. వాళ్ళు వెళ్ళిపోయిం తర్వాత, అప్పుల వాళ్ళ గోల తప్పినంత ఫ్రీగా గాలి పీల్చుకుని సెంట్రల్ స్టేషన్ లోంచి బైటకి వచ్చాడు.

టాక్సీవాళ్ళు, ఆటోరిక్షాల వాళ్లూ యీ విగ్రహం వాలకం కేసి విస్తుపోతూ చూసేరు. అయిదడుగుల రెండయిదు అంగుళాల భారీ విగ్రహంతో మాసి పోయిన బట్టలతో, రేగిపోయిన క్రాపుతో, నిద్ర లేని కళ్ళతో అచ్చం - యిల్లొదిలి పారిపోయొచ్చిన పశతిలా బెరుకు చూపులతో కన్పించేసరికి కొత్త పిట్టరా అనుకున్నారు.

అతి వినయంగా సమీపించి, "బుహారిలో దిగుతారా ఉడ్‌లాండ్స్‌లో దిగుతారా?" అనడిగేరు చేతిలో సొంపుగా ఉన్న సూట్‌కేస్‌నిండా ఉన్నది కరెన్సీ అనే భ్రమతో.

భాస్కరమూర్తి బెగటిల్లిపోయేడు. అతనికి మద్రాసు బొత్తిగా కొత్త ప్రపంచం. 'బుహారీ'...ఏవిటో, 'ఉడ్‌లాండ్స్' ఏవిటో అర్థం కాలేదు. అలాగంటే అవతలివాళ్ళు నవ్వేస్తారని - "బుహారి" అన్నాడు. చటుక్కున 'సూట్‌కేస్' అందుకొని, 'ఆటో' లో ఉంచి "రండి... ఎక్కండి!" అన్నాడు డ్రైవర్.

'భాస్కరమూర్తి' ఎక్కి కూర్చుని 'హాయ్... హాయ్...' అనుకుంటూండగానే బుర్రున బయలుదేరింది 'ఆటో'. నాలుగు వీధులు తిరిగి 'బుహారి' ముందు ఆగింది ఆటో. ఒక రూపాయి చెల్లించి దిగేడు. "బుహారి" అంటే హోటలు పేరని అపుడర్థమయింది పాపం!

ఆకలి గుర్తుకు వచ్చి, అడుగు ముందుకు వేశాడు. తిన్న కొద్ది ఫలహారానికీ వచ్చిన బిల్లు చూసి నిలువుగుడ్లు వేసుకు చూసాడు. నాలుగున్నర! అనుమానం వేసింది సర్వర్ పొరబాటు పడ్డాడేమోనని.

"ఈ బిల్లు నాదేనా?" అన్నాడు.

"ఆయా సార్" అన్నాడు సర్వర్ వికృచ్చిగా. బిక్కచచ్చి కిక్కురుమనకుండా అయిదురూపాయల నోటు ప్లేటులో ఉంచాడు. అర్ధరూపాయి బిళ్ళ వాపసు తెచ్చి అట్లాగే నిల్చున్నాడు సర్వర్. 'భాస్కరమూర్తి' కేమీ బోధపడక "ఏమీ" అన్నట్లు చూశాడు.

"టిప్స్" అన్నాడు సీరియస్‌గా చూస్తూ. అతనికి తెల్సిపోయింది కొత్త మొహమని! 'దమ్మిడీ ముండకి ఏగాని క్షవరం'లా యిదొహటా అనుకుని జేబులోంచి పదిపైసల నాణెం తీసి పడేశాడు. విర పనగా చూసి, నిర్లక్ష్యంగా కదలిపోయేడు సర్వారావు - సారీ! 'సర్వప్ప'- (అది మద్రాసు కదా!)

'భాస్కరం' బైటికి వచ్చి, వాళ్ళనీ, వీళ్ళనీ అడిగి మొత్తానికి అట్టే ఖర్చులేని ఒక హోటల్‌లో దిగేడు. బస, భోజనసదుపాయా లున్నాయందులో. సౌఖ్యాం మాటెల్లా ఉన్నా!

స్నానం గట్రా చేసి, ప్రాణం చేకూర్చుకున తర్వాత మొట్టమొదటి పని 'టెలిఫోన్ డైరెక్టరీ' ముందేసుకుని ప్రముఖ నటీనటుల ఫోన్ నెంబర్లు నోట్ చేసుకోవటంతో ప్రారంభించాడు.

ఒక నెంబర్ డయల్ చేసాడు.

"నందమూరి బిల్డింగ్స్..." అని వినవచ్చింది.

'భాస్కరమూర్తి'కి బ్లడ్‌ప్రెషర్ పెరిగిపోయింది. "అది యన్టీ ఆర్...ఆర్...గారి యిల్లేనా?" మాట తడబడింది.

"సారీ...! యిది కేవలం సినీ ఆర్టిస్టు యన్టీ ఆర్ ఇల్లు. మీకేం కావాలి?"

"నాకో కేరక్టర్ కావాలండీ..." చల్లకొచ్చి ముంత దాయటమెందుకని చెప్పేసాడు. అవతలనుంచి నవ్వు విన్పించింది. "మీ కేరక్టర్ బాగా లేదా? అయితే స్వీయ ప్రయత్నమే అందుకు సాధనం. సారీ... యీ విషయంలో మేము చేయ

---

హృదయం

ఒకని హృదయం అగ్నితో
నిండివుంటుంది. మరొకని హృదయం
బూడిదతో నిండి వుంటుంది

— శరత్ చంద్రుడు

---

గలిగిందేమీ లేదు..." ఫోన్ కట్ అయింది.

'భాస్కరమూర్తి' కోలుకోటానికి కొన్ని క్షణాలు పట్టింది. బుర్ర గట్టిగా గోక్కుని తనని తాను తిట్టుకున్నాడు.

"రేయ్... బ్రూట్ భాస్కర్! నీ బుర్రలో మట్టి ఉందిరా... బంకమట్టి..." - తర్వాతగుర్తొచ్చింది. బంకమట్టికన్నా బోలెడు డిమాండుధరా ఉన్నాయని అయితే 'ఇసుక' అనుకున్నాడు కసిగా. అదీ చాలేదు. పెద్ద పెద్ద భవనాలకి వేసే పునాదిలోని 'పాళ్ళల్లో' - 'ఇసుక' ప్రధానమైన 'కంపోనెంటు' కాబట్టి అదీ పనికిరాని వస్తువేమీ కాదు.

"నీది ఒట్టి భాస్కరం బుర్ర!" అని తిట్టుకున్నాడు ఆఖరున... కర్తవ్యాన్ని రేపటికి వాయిదా వేసి కళ్లు మూసుకుని పడుకున్నాడు బడలిక తీర్చుకునేందుకు.

* * *

"బాబూ! ఎక్కడికెళ్ళాలి? సామాను లోనెట్ట మంటారా" అనే కూలీవెధవ ఎవరన్నా ఉన్నాడేమో ప్లాట్‌ఫామ్‌నంతా పరిశీలించి చూసేడు 'భాస్కరం'. బుక్కాఫకీర్‌లా వున్న తనని ఆ ప్రశ్న అడిగేందుకు ఏ వెధవకీ దమ్ములేవని తెలిసిపోయింది!

మొదట తను వచ్చినపుడు బెల్లంచుట్టూ ఈగల్లా ముసిరిన యీ వెధవలే యిపుడు దూరంగా మసులుతున్నారు. కానీ అప్పటి తన అవతారం వేరు. మాసిపోయినవే అయినా ఖద్దరయిన బట్టలవి! చేతులకి రిస్టువాచీ, వేళ్ళకి ధగ,ధగ లాడుతున్న ఉంగరాలు. ముద్దులు మూటగట్టినట్లున్న 'తోలుపెట్టె'.

తన అవతారంకన్నా అలంకారాలు ఆకర్షణని పుణికి పుచ్చుకున్నాయప్పుడు! ఇప్పుడో ... 'హంపీ' శిథిలాల్లో ఒకటిగా ఉన్నాడు తను!!

మాసిపోయిన 'తోలుపెట్టె' బరువులేక, 'బరువు చేటు'గా ఉందిచేతిలో. 'దగాపడిన తమ్ముడు'లా ఉందతని పరిస్థితి. ఏదో అవుదామనివస్తే చివరకయింది మరొకటి. స్టూడియోలచుట్టూ నిర్విరామంగా తిరిగి తన హోటల్‌నుండీ ప్రతి స్టూడియోకీ ఉన్న దూరాన్ని అడుగుల్లో చెప్పగల స్థాయికి చేరుకున్నాడు. చివరకి హోటల్ యజమాని అతను పడిన బకాయికిగాను అతని దీనగాథ నంతా విని, వ్యాపార సూత్రావళి ప్రకారం కొన్ని జతలు బట్టలు జప్తు చేసుకుని వీడ్కోలు చెప్పాడు. "కష్టేఫలి... నీకు త్వరలో ఛాన్సు రావొచ్చు. విచారించకు" అని భుజం తట్టి ధైర్యం పలికేడు

'హీరో' అవుదామనుకున్న భాస్కరం 'జీరో' అయి, బెజవాడ రైల్లో ఎక్కి కూర్చున్నాడు పాపం.

ఇది నెరవేరని అతని మూడవ కోరిక!!!

* * *

నారాయణంగారికి సంతృప్తి ఒక్క విషయంలో అగుపించింది. అల్లుడు నేరుగా ఎలిమెంట్రీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కాగలగటం! ప్రైవేట్‌గా ఏదో గంటాలుపడి పరీక్షలు ప్యాసయితే హైస్కూలు టీచరు కాగలడన్న భరవసా కొద్దీ బోలెడు హితోపదేశం చేసి, సుభాషితాలు విన్పించారు.

అంతా విని, "యివన్నీ మనం స్టూడెంట్సుకి చెప్పేవేకద మావఁగారూ" అంటూ విసుక్కున్నాడు.

మళ్ళీఆసాహసంచెయ్యలేదు నారాయణంగారు!

భాస్కరం మెల్లగా డబ్బుకూడబెట్ట నారంభించాడు. ఈ మధ్య సినిమాలలోకి కొత్తవాళ్ళు కావాలనే ప్రకటనలు చదివిన తర్వాత అతనిలో అణగారిపోయిన ఆశ తలెత్తి బుసలుకొట్టింది. ఐతే- ఒక అనుభవం కలిగింది కాబట్టి, ఈ మాటు ఒట్టి చేతుల్తో వెనక్కి రాకూడదనుకున్నాడు. అనుభవం దక్కినా, అతనికి కొన్ని సుళువులు తెలిసినాయి అప్పట్లోనే!! ఎవర్ని కలుసుకుని యెట్లా మాట్లాడాలో అర్థమైంది. అయితే 'హోటల్'లో ఆశ్రయం పోయి, రిస్టువాచీ, ఉంగరాలు తెగ నమ్మగావచ్చిన డబ్బులుచాలనందువల్ల మంచిబట్టలు జప్తు క్రింద 'జమ' అయిపోయినందున తిరుగుమొహం పట్టక మార్గాంతరంలేకపోయింది.

ఇన్నాళ్ళకిమళ్లీ తనకలలు వాస్తవం కాబోతున్న సూచనలు అగుపించాయి. అందుకు తోడు, శుభ సూచకంగా- ఎన్నాళ్ళకోరికో గానీ మూడొందల రూపాయలతో కూతురి చేతులకి జత బంగారు గాజులు చేయించాడు నారాయణంగారు.

దాని అక్కర అగుపించింది భాస్కరానికి.

ఆ రాత్రి 'అరుణ'ని అక్కున జేర్చుకుని ఊరించి, లాలించి, బుజ్జగించి, బులిపించి - ఏదో విధాన ఆ రెండు గాజులూ తన 'హస్తగతం' చేసుకున్నాడు.

తన భర్త సినిమా యాక్టర్ అవబోతున్నాడంటే ఏ ఆధునిక అతివ ఆనందించకుండా ఉండగలదు!

# హెటూ.రాలూ

"సంగం"

ఇంగ్లాండు-ఫ్రాంసు దేశాలమధ్య యుద్ధం వస్తే, అది ఆ రెండు ప్రభుత్వ సైన్యాలమధ్య పోరాటానికే పరిమితమై వుండదనే సూక్తి పూర్వం ఉండేది!

ఏమంటే ఇంగ్లాండు-ఫ్రాంసులు రెండూ గత శతాబ్దంలో గొప్ప సామ్రాజ్యాలను కలిగివుండేవి. అన్ని ఖండాల్లో వాటికి వలస రాజ్యాలుండేవి. వర్తక-వ్యాపారాలకోసం బ్రిటిష్‌వాళ్లూ-ఫ్రెంచివాళ్ళూ అన్ని దేశాలోనూ ప్రవేశించేవారు.

అందుచేత ఇంగ్లాండు-ఫ్రాంసు దేశాలమధ్య యుద్ధం ప్రకటితం కాగానే, వాళ్ళున్న దేశాలన్నిటిలోనూ బ్రిటిష్-ఫ్రెంచి వాళ్ళమధ్య దెబ్బలాటలు ప్రారంభమయ్యేవి. ఆ బాధను ఆ దేశాలన్నీ అనుభవించక తప్పేదికాదు. తత్కారణంగానే ఆ సూక్తి బయలుదేరింది.

* * *

బ్రిటన్-ఫ్రాంసులకు వలె సామ్రాజ్యాలులేవు; కాని యిరవై యేళ్ళుగా కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ దాదాపు ఏకఛత్రాధిపత్యంగా కాంగ్రెసువాళ్లు రాజ్యాధికారం చెలాయించారు. అందుచేతనే కాబోలు! పాలక వర్గాలకు సహజంగా వుండే అనువాయితీ కాంగ్రెసు నాయకమ్మన్యులకూ అబ్బింది.

ఐతే ఈ గుద్దులాటను బ్రిటన్-ఫ్రాంసుల యుద్ధంతో పోల్చడం సరికాదేమో? ఒకే పాలక వర్గం రెండుగా చీలిన ఫలితంగా న్యూఢిల్లీలో (కురుక్షేత్రంలో) ప్రారంభమయ్యింది కాబట్టి కురు-పాండవ యుద్ధంగా పేర్కొనడమే సబబుగా వుంటుంది.

* * *

పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీలోని మెజారిటీని హస్తగతం చేసుకున్న "అధికార కాంగ్రెసు"కు శ్రీ సుబ్రహ్మణ్యం తాత్కాలికాధ్యక్షులయ్యారు. లోగడ కాంగ్రెసు ఆఫీసు జంతర్ మంతర్ భవనాన్ని స్వాధీనంచేసుకున్న నిజలింగప్ప విభాగానికి "అపొజిషన్ కాంగ్రెసు" నామకరణం జరిగింది.

ఇక చూడండి! చిలువలు పలువలు వేస్తున్న తగాదాలు! వింతలు!!

* * *

జంతర్‌మంతర్ భవనంలో వున్న యూత్ కాంగ్రెసు నాయకులకు నిజలింగప్ప క్విట్‌నోటీస్ జారీచేశారు. వైదొలగ బోమని యెదురు తిరిగితే రికార్డు తీసివేయించి తాళాలు వేయించారు.

చేసేదిలేక యూత్‌కాంగ్రెసు నాయకులు ఆఫీసు ఎదుట ఉపవాసవ్రతం చేస్తున్నారు.

* * *

ఇదలా ఉండగా నిజలింగప్పకు వ్యతిరేకంగా కాంగ్రెసు ఆఫీసు ఉద్యోగులే తిరుగుబాటు చేశారు. స్టాఫ్ సమావేశంలో మెజారిటీ 'నిజలింగప్ప"పై విశ్వాసం లేదని తీర్మానించింది.

అంతటితో ఆగలేదు. రికార్డులను కాపాడేందుకంటూ ఆఫీసుకు తాళాలు వేశారు.

పోలీసు రక్షణ తెప్పించుకుని, తాళాలు బద్దలు కొడితేగాని 'అపొజిషన్ కాంగ్రెసు" అధ్యక్షకార్యదర్శులకు తమ ఆఫీసులోకి వెళ్ళేందుకు వీలుచిక్కలేదు.

* * *

ఆఫీసులకు తాళాలు వేసుకునే పేచీ రాష్ట్రాలకు వ్యాపించింది.

బీహారు రాష్ట్రకాంగ్రెస్ ఆఫీసు వున్న సదాకత్ ఆశ్రమానికి రెండు వర్గాలు తాళాలు వేసి, సీళ్ళు వేశాయి.

తమిళనాడు కాంగ్రెసుఆఫీసువున్న సత్యమూర్తి భవనం ఎవరికి చెందాలనే తర్జన భర్జన ప్రారంభమయింది. ట్రస్టుబోర్డు సభ్యుల్లో మెజారిటీ ఎవరికుందో తేల్చుకోవాలని మీమాంస వచ్చింది.

తదనంతరం తాళాలు, సీళ్లు రంగంలోకి రావడానికి ఎంతో వ్యవధి వుండకపోవచ్చు.

* * *

పాత కాంగ్రెసుఅధ్యక్షుడు నిజలింగప్ప ఉత్తర ప్రదేశ్, పంజాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలను రద్దుచేశారు. ఆయా రాష్ట్రాల్లోని తమ అనుచరులతో అడ్‌హాక్ కమిటీలను ఏర్పరచారు.

కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం గుజరాత్, మైసూర్, బెంగాల్ రాష్ట్ర కాంగ్రెసు కమిటీలను రద్దు చేశారు. తమ అనుచరులతో ఆర్గనైజింగ్ కమిటీలను ఏర్పరచారు.

ఇదిగో వాయనం! అదిగో ప్రతివాయనం!! అంటున్నారు.

* * *

వాగ్దానాలు చేయడ మెంత సులభమో అమలు జరుపడ మంత కష్టమని ఇరవై సంవత్సరాల కాంగ్రెసు పరిపాలన నిరూపించింది. ఇన్నేళ్ళుగా దగాపడిన ప్రజానీకం నాల్గవ జనరల్ ఎన్నికల్లో ఎనిమిది రాష్ట్రాలలో ఓడించి, కాంగ్రెసు పాలకులకు గుణపాఠం నేర్పారు.

ప్రజలకు దూరమైపోయాకనే కాంగ్రెసులోని విభేదాలు రాజకీయరూపం ధరించాయి. ప్రజాస్వామ్యం, సోషలిజం గురించిన మంత్రాలను వల్లించడంలో ఉభయులూ పోటాపోటీలు పడుతున్నారు.

కాని దగాపడిన ప్రజ కేవలం మాటలతో సంతృప్తి చెందరు ఆచరణనే కొలబద్దగా తీసుకుంటారు. ఈ పరీక్షలో నెగ్గినవాడు మాత్రమే ప్రజావిశ్వాసాన్ని పొందగలరు.

* * *

ఎలా అప్పు పెట్టగలదు?

'అరుణ' మొదట భర్తమాటలకి ఎగిరిగంతేసినా యింకా వన్నె తరగని బంగారపు గాజులు యివ్వనేసరికి స్త్రీ సహజమైన మక్కువతో చిన్నబుచ్చుకొంది.

అవసరం తనది కాబట్టి అన్ని విధాలా ఆమెని బ్రతిమాలి, బామాలి అంగీకరింపజేసి ధన్యుడయ్యేడు భాస్కరం'.

ఓ శుభదినాన మద్రాసు పయనమయ్యాడు.

'అల్లుడు వెళ్ళిపోయింతర్వాతగానీ, విషయాలన్నీ తెలిసాయికావు నారాయణంగారికి.

'ఎందవే ఎందుకు చెప్పలేదమ్మా?" అంటూ మందలించాడు కూతుర్ని. 'అరుణ' దిక్కు మొహం వేసుక్కూర్చుంది పర్లే బాధపడకు. ఏదెలా జరగాలో అలా జరుగుతుంది. ఎవరి దౌర్భాగ్యానికెవరు కర్తలు? అంటూనెత్తిమీద చెయ్యేసుకుని సణుక్కున్నాడు.

* * *

ఎన్నోరోజుల నిరీక్షణ తర్వాత, కళ్ళు కాయలు కాచిన తర్వాత భర్తనుండి జాబొచ్చింది ఆమెకు!

"నేను 'మాయాదీవి' అనే జానపద చిత్రంలో వేషం వేసాను. చూడగలవు. త్వరలో మరికొన్ని వేషాలు దొరికే సూచనలు కన్పిస్తున్నా" యని-దాని సారాంశం.

ఆరోజే బాల్కనీ టిక్కెట్టుకి తండ్రితో సహా వెళ్ళింది అరుణ. హాలంతా బోసిపోతూ ఉంది. కావటాని కది కొత్తసినిమానే!? ఉన్న కొద్దిమంది ప్రేక్షకులూ క్రింది తరగతుల్లో ఉన్నారు.

'అరుణ' కి దాంతోనే సగం నీరసం ఆవహించింది. ఎలాగోలా ఓపిక చేసుకుని వళ్ళంతా కళ్ళు చేసుకుని పతిదేవుని కోసం ఆతృతగా చూసింది. ఇంటర్వెల్ వరకూ పత్తాలేడు!

నారాయణంగారికి చిర్రెత్తుకొచ్చింది. "ఏమిటమ్మా నీ పిచ్చి? ఇంకా అతని మాటలు నిజమని నమ్ముతావ్? ఈ సినిమానే మొన్న మన సీతారామయ్యగారమ్మాయి నీతోటిది చూసింది. మన అల్లుడే గనక ఉంటే మనకి చెప్పదా?" అన్నాడు. 'అరుణ' కి బంగారుగాజులు గుర్తుకొచ్చి "పోనీ ఆ సినిమాకెళ్ళినా బావుండేది!" అనుకుని ముక్కు చీదుకుంది.

సినిమా ప్రారంభమైంది. నారాయణం గారికి కళ్ళజోడు లేకపోతే బొమ్మలు బాగా కన్పించవ్. సరిగ్గా భాస్కరం అగుపించే సీనుకి నారాయణం గారు కళ్ళజోడు తీసి తుడుచుకోసాగేరు! అపుడు చూసింది 'అరుణ' తన పతిదేవుణ్ని.

మూర్ఛవచ్చినంత పనయింది. సంతోషంతో కాదు! విచారంతో, దుఃఖంతో!!

'భాస్కరం' బనీనుకూడా లేకుండా మోకాళ్ళపైకున్న పంచెతో 'విలన్'కి వళ్ళుపడుతున్నాడు! ఠీవిగా కూర్చుని కాలు జాపాడు విలనుడు. భాస్కరం అతి వినయంగా, తన సేవకధర్మంతో తన పాత్రకి న్యాయం చేకూర్చే సదుద్దేశ్యంతో ఆ కాలుని లాఘవంగా ... అపైన చూళ్ళేక తల తిప్పుకుని "ఇంక వెళ్దాం పదనాన్నా" అంటూ బైటికి నడిచింది. నారాయణంగారి కేమీ బోధపడక అయోమయంగా అనుసరించేడు. పాపం! అరుణ.

★